

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

సోమవారం 21 ఏప్రిల్ 2025


## ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా .....

## ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 5లో

## భయాందోళనకు గురి చేస్తున్న వాయు కాలుష్యం



మిగతా 4లో

## నియోజకవర్గ స్థాయి బేడా బుడగ జంగాల ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆందోల్ నియోజకవర్గ స్థాయి బేడా బుడగ జంగాల ఆత్మీయ సమావేశం సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో జరిగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో బాధ్యతగా స్వీకరించి ఏక సభ్య కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను, వివిధ సంఘాల వినతులను స్వీకరించి 2011 జనాభా లెక్కల ప్రకారం గా రూపొందించిన ఎంపరికల్ డేటా ఆధారంగా జనాభా, అక్షరాస్యత, వృత్తి, ఉపాధి, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎస్సీ వర్గీకరణ ను గ్రూప్ - I, II, III తరగతులుగా వర్గీకరణ చేసి రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ. 2011 భారత ప్రభుత్వం విడుదల చేసిన జనాభా లెక్కల ప్రకారం గా తెలంగాణ రాష్ట్రంలోని 59 ఎస్సీ కులాల జనాభా 52 లక్షల 17 వేల 768 మంది గా ఏకసభ్య కమిషన్ నిర్ధారించింది. అందులో భాగంగా గ్రూపు - I లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గుర్తించింది . 15 కులాల జనాభా 1, 71, 625 గా (3.288 %) నిర్ధారించింది. వారందరి జనాభా దమాష ప్రకారంగా రావాల్సిన రిజర్వేషన్ 0.4 శాతం . ప్రభుత్వం అత్యంత వెనుకబడిన 15 కులాలకు విద్యా, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో ప్రోత్సాహం అందించేలా వారికి 0.6 శాతం ను అదనంగా జోడించి మొత్తం 1 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో అత్యంత వెనుకబాటుకు గురైన బేడ బుడగ జంగాల (జనాభా 1లక్ష 11,710) , (2.141 శాతం) ను గ్రూపు - 1 లో చేర్చడం జరిగిందన్నారు. బేడ బుడగ జంగాల కులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణలో బేడ బుడగ జంగాల కులాలకు చెందిన వారు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం

మిగతా 8లో

## రాత్రి పూట విషవాయువులు

- విలవిలాడిన చిన్నారులు
- పటాన్ చెరు పరిధిలో ఘటన






మిగతా 4లో

## సమస్యలను పరిష్కరించండి



మిగతా 8లో

# అనుమతిలేని ప్రార్థనా స్థలాలపై చర్యలు తీసుకోవాలి: రావినూతల శశిధర్

## - హిందువుల ఐక్యతకు విశ్వహిందూ పరిషత్ పిలుపు



సంగారెడ్డి, మేజర్ న్యూస్....సంగారెడ్డి పట్టణం శాంతినగర్ ప్రాంతంలో అనుమతి లేని ప్రార్థనా స్థలాలపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ శివారులోని శిశు మందిరంలో నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ధర్మప్రసార్ సమితి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన ప్రసంగించారు. "దేశంలో హిందువుల ఐక్యత లోపమే వారి ఆస్తి, సంపదలపై దాడులకు దారితీస్తోంది. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం 11 తరాల హిందువులు తమ స్వాభిమానాన్ని కోల్పోయారు," అని శశిధర్ వ్యాఖ్యానించారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఓ ఇంటిని అక్రమ మసీదుగా మారుస్తూ, స్థానిక హిందూ కుటుంబాలకు సమస్యలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుమానాస్పద వ్యక్తులు అక్కడకు వస్తూ పోతున్నారని నివాసితుల ఆరోపణలతో స్పష్టమవుతోందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బెంగాల్ రాష్ట్రంలో హిందూ మహిళలపై జరుగుతున్న దాడులను ప్రస్తావిస్తూ, శశిధర్ "ఇప్పటికైనా హిందువులు ఐక్యంగా మారి, దేశాన్ని కాపాడేందుకు మతపరమైన విభేదాలకు అతీతంగా సంఘ విద్రోహ శక్తులపై పోరాడాలి" అని పిలుపునిచ్చారు. గత పాలకులు దేశాన్ని మతాధారంగా విడగొట్టిన తీరును విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ధర్మ ప్రసార్ ప్రముఖ్ జాదవ్, సహ ప్రముఖ్ మదురనేని సుభాష్ చంద్ర, సంఘటన మంత్రి మల్లేశం, జిల్లా అధ్యక్షుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఆర్థిక విధానాలు

**: సిఐటియు అఖిలభారత కోశాధికారి సాయిబాబు**

**- పెట్టుబడుదారుల కోసమే లేబర్ కోడలు -:కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలి - ఐక్య పోరాటల ద్వారానే విజయాలు**

**- మే ౨౦ దేశవు సమ్మె జయప్రదం చేయాలి**



పటాన్ చెరు మేజర్ న్యూస్..... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఆర్థిక విధానాలను అబలంబిస్తున్న నయా ఉదారవాద విధానాల పైన పెద్ద ఎత్తున పోరాడాలని సిఐటియు అఖిలభారత కోశాధికారి సాయిబాబు పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్ చెరు లోని ఐలాభవన్ లో తోషిబా పరిశ్రమలో సిఐటియు యూనియన్ స్థాపించి 25 సంవత్సరలు పూర్తయిన సందర్భంగా నయా ఉదార వాద విధానాలు– లేబర్ కోడులు– కార్మికుల కర్తవ్యం అంశం పైన జరిగిన సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతు ప్రధానమంత్రి పచ్చి కార్మిక వ్యతిరేకి అని కేంద్ర ప్రభుత్వం అబలంబిస్తున్న నయా ఉదారవాద విధానాల పైన పెద్ద ఎత్తున పోరాడాలని ఆయన అన్నారు. మోడీ ఆర్థిక విధానాలు ప్రజలకు, కూలీలకు, కార్మికులకు ఎవరికి ఉపయోగపడటం లేదని, దేశంలో అమలవుతున్న ఆర్థిక విధానాలు కార్పొరేట్ శ క్తు లకు అనుకూలంగా మాత్రమే ఉన్నాయని, కొద్ది మంది ఆస్తులు మాత్రమే లక్షల కోట్లు పెరుగుతున్నాయని విమర్శించారు. దేశ జీడీపీ పడి పోతుందని, ప్రజల కొనుగోలు శక్తి రోజు రోజుకు దిగజారి పోతుందని ఆయన అన్నారు. దేశంలో నూటికి 70% పేదరికంలో ఉన్నారన్నారు., పేదరికం పోయేటట్టుగా మోడీ ప్రభుత్వం ఏమి చేయడం లేదని, ఉన్నవి పోతున్నాయని, పారిశ్రామిక ఉత్పత్తి తగ్గిందని తెలిపారు. అలాగే లేబర్ కోడులు పెట్టుబడుదరుల కోసమే తెస్తున్నారని ఆయన విమర్శించారు, లేబర్ కోడులు తెచ్చేముందు ఏ కార్మిక సంఘాలతోను కూడా ఈ ప్రభుత్వం మాట్లాడలేదని ఆయన విమర్శించారు, లేబర్ కోడ్ లు అమలు అవుతే నూటికి 99% పరిశ్రమలకు కార్మిక చట్టాలు వర్తించవని ఆయన అన్నారు, కార్మిక చట్టాలన్నీ నీరు గారి పోతాయని, కార్మికులకు రక్షణ ఉండదని అన్నారు, అందు కోసం కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అందరూ ఐక్యం కావాలని ఆయన అన్నారు. మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు, ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం, అసంగటిత రంగం అనేది తేడా లేకుండా లేబర్ కోడలపై పోరాడకపోతే కార్మిక వర్గానికి భవిష్యత్తు లేదని ఆయన అన్నారు. పరిశ్రమ యూనియన్ అధ్యక్షులుజే మల్లికార్జున్ మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి సిఐటియు యూనియన్ ఆదరిస్తున్నందుకు కార్మికులకు జేజేలు తెలిపారు 25 ఏళ్ల నుంచి తోషిబాలో కార్మికులకు సేవ చేస్తున్నామని ఆయన అన్నారు అందుకే మూడుసార్లు గెలిపించాలని ఆయన అన్నారు అనేక హక్కులు సాధించడం జరిగిందని చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేశామని, మెరుగైన బోనస్ ఇప్పిచ్చామని, పర్మినెంట్ కూడా చేశామని ఆయన అన్నారు భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించుకుందామని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు భీమలేష్, జిల్లా కోశాధికారి కే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, యూనియన్ జనరల్ సెక్రటరీ అనంతరావు, యూనియన్ నాయకులు శ్రీధర్, వెంకటేశ్వరరావు, పుల్లంరాజు, ఎన్ శ్రీనివాస్, నరసింహ రావు, కృష్ణ, శ్రీనివాస్ నాయుడు, బాబు, సత్యనారాయణ, నరేందర్, ప్రకాష్, సురేష్, మైపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రికి రూ.50 వేల జరిమానా



సంగారెడ్డి: మేజర్ న్యూస్....సంగారెడ్డిలోని ప్రైవేట్ హోప్ న్యూరో ఆసుపత్రిపై నిబంధనలు పాటించకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రూ. 50 వేల జరిమానా విధించబడింది. ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి వెల్లడించారు. కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన నవీన్ (37) అనే వ్యక్తి హోప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 2న మృతి చెందాడు. ఈ ఘటనపై కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో ఆసుపత్రి నిబంధనలు అతిక్రమించినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో రూ. 50 వేల జరిమానాతో పాటు ఐదు రోజుల లోపులో పూర్తి వివరణ ఇవ్వాలని ఆసుపత్రికి నోటీసులు జారీ చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత కలిగిన ఆసుపత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆమె హెచ్చరించారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారుడిగా చంద్రయ్య స్వామి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ....బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య సలహాదారుడిగా చంద్రయ్య స్వామి నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్కాపూర్‌లో ఆదివారం చంద్రయ్య స్వామికి ఘన సన్మానం జరిగింది. సంఘ నాయకులు, స్థానిక ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తనపై చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘ అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని చంద్రయ్య స్వామి తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాల్లో సమర్థవంతంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# సంగారెడ్డిలో భక్తి కళా సమ్మేళన గోడపత్రిక ఆవిష్కరణ

## మే 7న హైదరాబాద్‌లో జరగనున్న కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు



సంగారెడ్డి, మెజర్ న్యూస్..సంగారెడ్డి పట్టణంలోని శ్రీరామాలయంలో ఆదివారం నాడు 'హైందవ భక్తి కళా సమ్మేళనం' ప్రచార గోడపత్రికలు ఆవిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి పాల్గొన్నారు. వారు భీంపూర్ మండలంలోని శ్రీరామ మందిరాన్ని సందర్శించి, భక్తులతో కలిసి రామనామ సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ, "సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి" అని పేర్కొన్నారు. మే 7వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరుగనున్న 'హైందవ భక్తి కళా సమ్మేళనంలో' వేలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని స్వామి పిలుపునిచ్చారు. "తిరుపతిలో నిత్య హరినామ సంకీర్తన జరిగే విధంగా యాదాద్రిలోనూ అదే విధంగా జరగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ఫ్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ ప్రతినిధి మల్లికావల్లభ, జైభారత్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి రాజు, జానపద సంకీర్తన గురువు గుండప్ప, శ్రీరామ భజన మండలి సభ్యుడు భిక్షపతి, కాశపాగ ఇమ్మయ్య, కలివేముల సుమిత్ర, ప్రవీణ్, నాగభూషణం, ప్రభాకర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ హింసకు నిరసనగా సంగారెడ్డిలో హిందూ సంఘాల ర్యాలీ




సంగారెడ్డి మేజర్ న్యూస్....పశ్చిమబెంగాల్లో హిందువులపై జరిగిన దాడులను ఖండిస్తూ సంగారెడ్డి పట్టణంలో హిందూ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఐబీ వరకు హిందూ సంఘాల కార్యకర్తలు కాలినడకన ర్యాలీగా నడుచుకుంటూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు నినాదాలు చేస్తూ, పశ్చిమబెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శీఈ కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు ప్రమోద్, విష్ణు, ప్రశాంత్, అనిల్, పవన్, బజరంగ్ దళ్ నాయకులు లక్ష్మణ్, సాయి, బీజేపీ నాయకులు రవీంద్రనాథ్, సమరసింహారెడ్డి, నాగరాజ్, విజయ్ కుమార్, శివశంకర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పూట విషవాయువులు

## ● విలవిలాడిన చిన్నారులు ● పటాన్ చెరు పరిధిలో ఘటన



పొల్యూషన్ మిషన్ లో 11 పైగా చూపుతుంది

పటాన్ చెరు మేజర్ న్యూస్.....పటాన్ చెరు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ (జీహెచ్ఎంసీ) చైతన్య నగర్ కు అనుబంధంగా ఉన్న నవ్య ది గ్రాండ్ కాలనీలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో విష వాయువులతో పలువురు చిన్నారులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. మాములుగా అందరు భోజనం చేసి నిద్రకు ఉప క్రమించే తరుణంలో ఒక్కసారిగా శ్వాస తీసుకోవడం కష్టం అయింది. విషవాయువుల కారణంగా ఇలా జరిగిందని కాలనీ సంక్షేమ కమిటీ సభ్యులు చెప్పారు. అందరూ ఫోన్ చేసుకుని ప్రధాన కూడలి వద్ద సమావేశం అయ్యారు. వారంలో ఒకసారి ఇలాగే జరుగుతుందని కాలుష్య నియంత్రణ మండలి వారికి పిర్యాదు చేసినా ఫలితం ఉండడం లేదని కాలనీ కమిటి బాధ్యులు కెవి రవీందర్, హర గోపాల్, నవీన్, సుశీల్, వెంకటేశ్, శ్రీకాంత్ లు ఆరోపించారు. సమీపంలోని వాగులో


వాగు సమీపంలో టైర్ గుర్తులు

రసాయన వ్యర్థ జలాలు రాత్రి వేళ దొంగతనంగా వదులుతున్నారని వారు తెలిపారు. వెంటనే కమిటీ సభ్యులు వాగు వెంబడి పరిశీలన చేశారు. సిల్వర్ ఓక్స్ స్కూల్ వద్ద చీకట్లో ఎవరూ లేనిది చూసి అక్కడే వ్యర్థ జలాలు వదులుతున్నారని నిర్ధారణకు వచ్చారు. లారీ వెళ్లిన గుర్తులు కూడా ఫోన్ లో ఫోటోలు తీసి ఉంచుకున్నారు. మరోవైపు విష వాయువులు వెలువడగానే కొందరి కాలుష్య నియంత్రణ మండలి కి ఫోన్ చేసి పిర్యాదు చేశారు. మరో


వాసన భరించ లేక ముక్కులు మూసుకున్న కాలనీ వాసులు

వైపు అస్వస్థతకు గురైన 3 గురు చిన్నారులను సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. రాత్రి 11 గంటల సమయంలో పిర్యాదు అందుకున్న అధికారులు కాలుష్యం నమోదు చేసే యంత్రం తీసుకుని కాలనీకి చేరుకున్నారు. ఒక్కో దగ్గర ఒక్కో విధంగా మిషన్ కాలుష్యం సూచీ చూపించింది. 5 పాయింట్ల నుండి 12 పాయింట్ల వరకు కాలుష్యం నమోదు అయింది. విషయం తెలుసుకున్న సనత్ నగర్ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయ అధికారులు సైతం 12 గంటల ప్రాంతంలో కాలనీకి చేరుకుని మరొక సారి వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రతీ వారం ఇలాగే జరుగుతుందని, మరొక సారి ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చూడాలని కమిటీ బాధ్యులు కోరుతున్నారు.

# భూ భారతితో భూములకు భరోసా

✦ భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచన
✦ భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం ✦ అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ఓఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల



నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి


నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని జాంబికుంట గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే గారు అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనికే కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ అధికారులు, నిజాంపేట్ మండల


కాంగ్రెస్ నాయకులు, జాంబీకుంట గ్రామ పెద్దలు మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో పండ్ల పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా కేంద్రంలోని లక్ష్మణ్ బాపూజీ పండ్ల పరిశోధన కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు పండ్ల మొక్కల, పూల మొక్కల ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మాట్లాడుతూ.. పండ్ల పరిశోధన కేంద్రాన్ని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భయాందోళనకు గురి చేస్తున్న వాయు కాలుష్యం





జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు రసాయన పరిశ్రమల నుంచి యదేచ్చగా విషవాయువులను విడుదల చేస్తుండడంతో స్థానికులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం వేళల్లో రసాయన పరిశ్రమలు పెద్ద ఎత్తున వాతావరణంలోకి వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తూ సామాన్య జనాలను ఉక్కిరిబిక్కిరికి గురి చేస్తున్నారు. ఘాటైన వాసనలతో ముక్కుపుట్టలు అదురుతున్నాయని వాపోతున్నారు. దీంతో అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నామన్నారు. పరిశ్రమలపై నిఘా కొరవడిన పిసిబి అధికారులపై తీవ్రంగా స్థానిక ప్రజలు మండిపడుతున్నారు . ఇప్పటికైనా బాధ్యులైన పరిశ్రమలను గుర్తించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాల కాల్చివేతతో పెద్ద ఎత్తున దట్టమైన పొగలతో పాటు దుర్గంధ భరితమైన వాసనలు వెదజల్లుతున్నాయని దీంతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని 1వ వార్డ్ గాంధీనగర్,11 వ వార్డ్ బీరప్ప బస్తి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్, పిసిబి అధికారులు స్పందించి సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం నాడు జరిగిన శ్రీ మనికరం స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల శంకర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు తాటిపల్లి మల్లేశం, నాయకులు కుమ్మరి శేఖర్, బక్కన్న, దుర్గయ్య, నాగేష్, మౌలానా, వెంకటేశం, సదాశివుడు, చంద్రయ్య, ప్రభు, యాదయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా

## ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కొల్చారం మేజర్ న్యూస్ :ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం కుల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారంలికాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్, డీఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## సువాసిని పూజా లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చింత



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రతినెల మూడో ఆదివారం నిర్వహించే సువాసినీ పూజా కార్యక్రమంలో భాగంగా నేడు ఆదివారం దిడ్డిగే శంకర్ గుప్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆర్యవైశ్య యోజన సంఘం అధ్యక్షులు దిడిగే నాగేష్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మహా ప్రసాదం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ చింత గోపాల్, గౌరవ అధ్యక్షులు కోడూరు అంజయ్య, వైశ్య సంఘం అధ్యక్షులు మా శెట్టి ప్రకాశం, ఆలయ సంఘం అధ్యక్షులు అనుముల సాయిరాజు, సభ్యులు శ్రీనివాస్, శంకర్, మల్లేశం, వంశీ, సుధాకర్, రాజయ్య, బిక్షపతి, వినోద్, రమేష్, కోడూరు రమేష్, కంది కృష్ణ, సరాపు చంద్రయ్య, పురం రజిని, సుజాత, శ్రీదేవి, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని సంజీవన్ రావుపెట్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు తల్లి అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగ్రాహానికి వెళ్లి వారి కుటుంబాన్ని వరమర్శించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అలాగే సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పండరీనాథ్ పాటిల్ భార్య అరె గయాబాయి అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగ్రానికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి



మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి మాణిక్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ సీజ్




మునిపల్లి మేజర్ న్యూస్ : అక్రమంగా టిప్పర్ లో ఇసుకను తరలిస్తున్న టిప్పర్ మునిపల్లి పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇస్మాయిల్ ఖాన్ పేట నుంచి బీదర్ కుఅక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం రావడంతో మునిపల్లి పోలీసులు మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇసుక లోడ్ తో వస్తున్న టిప్పర్ ఆపి తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి పీఎస్ కు తరలించారు. విచారించగా ఇస్మాయిల్ ఖాన్ పేట నుంచి తీసుకవచ్చి బీదర్ లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు టిప్పర్ డ్రైవర్, ఓనర్ ఒప్పుకున్నారు. ఈ మేరకు టిప్పర్ డ్రైవర్ అబ్దుల్ ముబీన్, టిప్పర్ యజమాని మహమ్మద్ సాబీర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

## అగ్నిమాపక వారోత్సవాలు - 2025



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అగ్నిమాపక కేంద్రం సదాశివపేట తరపున ఈ నెల 14 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు అగ్నిమాపక అవగాహన సదస్సులు విద్యాసంస్థలలో, పరిశ్రమలలో, గోడౌన్స్ లో, ఆసుపత్రులలో, పెట్రోల్ పంప్స్, డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ లో వారం రోజులపాటు నిర్వహించి, 20 ఏప్రిల్ 2025 రోజున ముగింపు ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రథమ బహుమతి సయ్యద్ రఫీ అహ్మద్ సెంట్ మేరీస్ హై స్కూల్, ద్వితీయ బహుమతి షేక్ అబ్దుల్ ముజామిల్ అయేషా సిద్దిక ఇక్ర గ్రూప్ ఆఫ్ స్కూల్, తృతీయ బహుమతి అప్స అమ్రీన్ గెలుపొందడం జరిగింది. పిరికి అఖిలాపక కేంద్రాధికారి విజేత లకు బహుమతులు అందించడం జరిగింది.

## దేవనూర్ ఉన్నత పాఠశాలలో

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలం దేవనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నాడు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూపాయలు ఐదు లక్షలు మంజూరు అయినట్లు తెలిపినారు. సిసి రోడ్డు వేయడానికి రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేసినందుకు, ఆరోగ్యశాఖ మంత్రి ,దామోదర రాజనర్సింహకు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, కృతజ్ఞతలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, మాజీ ఎంపీపీ పత్రి విఠల్, మాజీ జెడ్పిటిసి జానయ్య ,మాజీ సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు. ఏఎంసీ డైరెక్టర్లునాగయ్య, దిగంబరావ్, అలీమ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం మరియు పలు శుభకార్యానికి హాజరైన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు కాశీ రత్నప్ప పటేల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి, అదే రాయిపల్లి గ్రామంకు చెందిన టీఆర్ఎస్ యువ నాయకుడు రుక్మమెల్ల అశోక్ వివాహనికీ ఇందూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాణిక్యం మనవరాలి తోటల , ఇందూర్ పిఏసిఎస్ చైర్మెన్ హన్మంతు మనమరలి తోటల,శంశోదీన్ పూర్ నాయకులు తోపల రాములు మానమరాలి తోటల కార్యక్రమాలలో ఆందోల్ మాజీ శాసన సభ్యుడు చంటి క్రాంతి కిరణ్ హాజరుకావడం జరిగింది.,ఈ యొక్క కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు చేవేళ్ల విఠల్,వరం కమిటీ చైర్మేన్ వీరారెడ్డి,వైస్ చైర్మెన్ తుకారాం,మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాద్యక్షులు మల్లేశ్ కరుమ,ప్రదాన కార్యదర్శి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ మహబూబ్ పటేల్, మాజీ యంపిటిసీ లు,విష్ణు వర్దన్ రెడ్డి,నిరంజన్,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు, చంద్రశేఖర్,హన్మంతు, నాయకులు మల్లు పటేల్, విష్వనాథం, జైపాల్ రెడ్డి,అడివయ్య, అశోక్, రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్‌కు నా పేరు తొలగించడం అన్యాయం : మాజీ క్రికెటర్ అజారుద్దీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించడంపై ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్, క్రికెటర్ అజారుద్దీన్ అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించిన నేపథ్యంలో అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదేళ్ళ పాటు ఇండియన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా, 19 ఏళ్ళు క్రికెటర్‌గా దేశ క్రికెట్ జట్టుకు సేవలందించానని అలాంటి తన పేరుపై ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ స్టాండ్‌గా పేరు పెట్టుకున్నారని దానిపై కొంత మంది కావాలని రాజకీయం చేసి లార్డ్స్ క్రికెట్ క్లబ్‌తో కోర్టుల్లో పిటిషన్లు వేయించారని అన్నారు. తనపై వచ్చిన పలు ఆరోపణలను గతంలోనే కోర్టు కొట్టేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక హైదరాబాదీగా దేశం గర్వించే స్థాయిలో తాను ఎదిగానని కొంత మంది కుట్రలు పన్నుతూ చేస్తున్న కుట్రలకు తాను న్యాయపరంగా సమాధానం చెప్తానిన అన్నారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ఈ వ్యవహారంపై పై కోర్టులకు తాను వెళ్తానని అన్నారు. నా జీవితాన్ని క్రికెట్ కోసం అంకితం చేశానని ఎంతో కష్టపడ్డానని అన్నారు. ఉదయం నుంచి తనకు వేలాదిగా తన అభిమానులు, శ్రేయోభిలాషులు ఫోన్లు చేస్తున్నారని నార్త్ స్టాండ్స్‌కు తన పేరును తొలగించడాన్ని వారు ఖండిస్తున్నారని అన్నారు. ఆనాడు క్రికెట్ అభిమానుల కోరిక మేరకే తన పేరును స్టాండ్స్‌కు పెట్టారని అన్నారు. హెచ్‌సీఏలో సైతం ఎన్నో విభేదాలు ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో కూడా టిక్కెట్ల వ్యవహారంపై జరుగుతున్న పరిస్థితి ప్రతి ఒక్కరికి తెలుస్తుందని అన్నారు. తాను హెచ్‌సీయూ నుంచి లీగ్ మ్యాచ్‌లు సైతం జరగడం లేదని అది ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు.

అజారుద్దీన్ పేరు తొలగింపుపై అభిమానుల ఆందోళన..

క్రికెటర్ అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ కోర్టు ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో అజారుద్దీన్ అభిమానులు బంజారాహిల్స్‌లో ధర్నా చేశారు. అజారుద్దీన్‌ను కావాలంనే కొంత మంది రాజకీయ కక్షలతో వేధిస్తున్నారని ఇలాగే కొనసాగితే హెచ్‌సీఏ ముందు తాము ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

## నాలుగున్నర లక్షల హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా ద్విచక్రవాహనంమీద హవాలా డబ్బులను రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకుని వారివద్దనుంచి నాలుగున్నర లక్షల హవాలా డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసాచారి తెలిపారు. హనుమాన్ టెక్లీవద్ద తమ పోలీసులు వాహనాలను తనిఖీచేస్తుండగా, ఇద్దరు ద్విచక్రవాహనదారులు హవాలా డబ్బులను తరలిస్తున్నట్లు తమకు సమాచారం లభించడంతో, తమ పోలీసులువలపన్ని,ఈ రెండు ద్విచక్రవాహనాలను తనిఖీ చేయగా, ఓ నల్లని కవర్‌లో నాలుగున్నర లక్షల హవాలా డబ్బులు కనిపించడంతో,వాహనాదారులు తమ తప్పును పోలీసులముందు ఒప్పుకోవడంతో, సుల్తాన్‌బజార్ పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని,వారిద్దరిని అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహనరావు ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృూఎష్ణ నగర్ లేబర్ అడ్డ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కెక్ కట్ చేశారు. మెట్రో పిల్లర్ కి కట్టిన 24 అడుగుల చంద్రబాబు కటౌట్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది . వీరమాచినేని రత్నాకర్ రావు, ఎస్టీ సెల్ గోపి, టీడీపీ సీనియర్ నాయకులు మహానంది, అమ్మ ప్రాపర్టీ శ్రీను, కృూఎష్ణ, రాజు నాయక్, రావు, ప్రమీల, జాన్సీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో తల్లి కూతురుకి చోటు

### సెంట్రల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ తేజస్వి సరికొత్త రికార్డు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ప్రతిభను గుర్తించడంలో ఉన్నతమైన శిఖరంలాటి స్థానం గిన్నిస్ వరల్డ్ రికార్డ్. మరి అటువంటి వరల్డ్ రికార్డు లోకి పేరు దక్కించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదని అందరికీ తెలిసిందే. మరి ఒకేసారి తల్లి కూతుర్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు లోకి ఎక్కడం చాలా అరుదుగా చూస్తుంటాం. వివరాల్లోకి వెళితే కోటి రీజినల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న సిరియాల తేజస్వి, తన కూతురు బి .జోయానా ఇవాంజెలిన్ మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ బడంపేట్ లో రెండవ తరగతి చదువుతోంది. అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి చూపించారు ఈ తల్లి కూతుర్లు. మొదటి నుండి సంగీతంపై మక్కువను పెంచుకున్న తేజస్వి ఖాళీ సమయంలో కీబోర్డుపై స్వరాల ప్లే గిటారు ప్లే చేస్తూ తన మెదడుకు పదును పెట్టడంతో ఆ ప్రభావం కాస్త ఆమె కూతురుపై పడిందని చెప్పుకోవచ్చు. ఇద్దరు కూడా కీబోర్డుపై స్వరాల ప్లే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నారు. విజయవాడ హాలేలుయ మ్యూజికల్ స్కూల్ ఆధ్వర్యంలో ఒక గంట నిడివి సమయంలో దాదాపు 1046 మంది ఒకే సమయంలో ఇన్‌స్టాగ్రామ్ లోని సంగీతంలో ఎల్క్ట్రానిక్ పియానో (కీబోర్డు) ద్వారా కొన్ని పాటలు ప్లే చేయడం జరిగింది. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ వారి లిస్టులో ఈ కార్యక్రమం నమోదయింది. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఎడ్యుకేటర్ మిస్టర్ రిచర్డ్ స్టండింగ్ 1046 మంది విద్యార్థులను విజేతలకు ప్రకటించాడు. ఈ మేరకు ఏప్రిల్ 14న హైదరాబాద్ హాలేలుయ మ్యూజికల్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ బ్యాంక్ మేనేజర్ తేజస్వి తన కూతురుతో గిన్నిస్ బుక్ రికార్డు అందుకోవడం విశేషం. అనంతరం మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ తన కూతురుతో పోటీపడి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ రెండవ తరగతి చదవడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గా గతంలో విధులు నిర్వర్తించిన సిరియాల తేజస్వి అక్కడి మండల ప్రజల మన్ననలు పొందారు. రికార్డు సాధించడంతో మర్రిగూడెం మండలంలో సైతం ఆమెకు శుభాకాంక్షలు వెలువిరిశాయి. అతి చిన్న వయసులో జోయాన అవార్డు సాధించడం పట్ల తల్లిగా తేజస్వికి ఆనందానికి అవధులు లేవంటే నమ్మడం అతిశయోక్తి కాదు. తల్లి కూతుర్లు అవార్డు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# మర్యాదపూర్వక కలయిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ధార్మిక సలహాదారులు ఆర్ గోవిందు హరి నీ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్, జి.రామన్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం ద్వారా నియమితులైన ధార్మిక సలహాదారు లు తమకు అత్యంత ప్రముఖులని అన్నారు. ధార్మిక విషయాలలో ఇటీవల సంభవిస్తున్న గందరగోళాలకు చెక్ పెట్టే శక్తి ఉన్న మహా పండితో పాసకులని వారు కొనియాడారు. ఆదివారం మాజీ టీటీడీ లోకల్ బోర్డు మెంబర్ రవి భీస్వా తో సహా ఆయనను కలిసి ధార్మిక విషయాలలో సూచనలు, సలహాలను దంపతులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ ,శేఖర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమానికి ప్రతీక గావ్ ఛలో- బస్తి ఛలో



హైదరాబాద్, మేజర్ న్యూస్: గావ్ ఛలో– బస్తి ఛలో కార్యక్రమం సేవా కార్యక్రమానికి ప్రతికగా నిలిచింది. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల నేపథ్యంలో, బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ పిలువు మేరకు మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధకృూఎష్ణ గావ్ చలో బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ చెన్నమనేని స్రవంతి నేతృూఎత్వంలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం మాదాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాతృా ఎశ్రీనగర్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృూఎష్ణ గావ్ చలో– బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ స్రవంతి హాజరయ్యారు. గావ్ చలో బస్తి చలో కార్యక్రమం ద్వారా బస్తి సమస్య లు పరిష్కార మే లక్ష్యంగా స్థానికు లను మమేకం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తామని కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకష్ణ గావ్ చలో బస్తి చలో ఇంచార్జి స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా గుడి శుభ్రం చేయడం, చెరువు సందర్శించి సమస్యలు తెలుసుకోవడం. బూత్ అధ్యక్షుల ఇంటి వద్ద పార్టీ జెండా కట్టడం, సీనియర్ నాయకులకు సన్మానం బూత్ అధ్యక్షులతో సమావేశ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి స్వామి, ఆనంద్, పట్టాభి బీజేవైమ్ నాయకులు శివ,శ్రవణ్, మంజు, మరియు స్థానిక నాయకులు రంజిత్, మహేష్ రవ్వ,



శ్రీనివాసరెడ్డి, అల్లాడి ప్రవీణ్, మధుకర్ రెడ్డి, బాల, అరవింద్ రెడ్డి, సత్యనారాయణ,ప్రభాకర్, ప్రకాష్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ వాసులు, బస్తీ వాసులు పలువురు హాజరు అయ్యారు.

## ఘనంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాస్తుపూజ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా వాస్తుపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ సెనగల ధనరాజ్ యాదవ్,ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన ముఖద్వారాలకు పూజను నిర్వహించి ప్రధాన ద్వారాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ మధురా నగర్ కాలనీలో సమీప ప్రాంతాల్లో ఎక్కడలేని విదంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులను, కాలనీ వాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావు, విష్ణువర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, మద్దయ్య, హన్మంత్ రావు, రమేష్, కమల్ కుమార్, ఎస్ శ్రీనివాస్, నవీన్, రామ్ ప్రసాద్, అప్పుల రాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట పొలంలో విద్యుత్ వైర్లు తగిలి రైతు మృతి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : తన సొంత పొలంలో వరి పంటకు నీరు పెడుతుండగా విద్యుత్ వైరు తగిలి షాక్ తగలడంతో నగదరా బేతయ్య అనే రైతు మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం లక్ష్మాపూర్ కు చెందిన నాగధర్ బేతయ్య తాను పండిస్తున్న వరి పంట చుట్టూ అడవి పందుల రక్షణ కోసం విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసుకున్నాడు.. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తన పంట పొలంలో వరి పంటకు నీరు పెట్టేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు షాక్ తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.. మృతుడికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉండగా అందరి వివాహాలు జరిపించాడు.. మృతుడి భార్య దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్ఐ తెలిపారు.. పోస్టుమార్టం



నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు పోలీసులు తెలిపారు..

## పేట సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు ప్రభువు పునరుత్థాన రోజు పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని సి.ఎస్.ఐ చర్చిలో ఆదివారం క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్థనలతో పాటు ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు.. సిఎస్ఐ చర్చి పాస్టర్ ఎయిట్ ఇంచార్జ్ గురువులు దేవవరం.. సెక్రటరీ చార్లెస్ వాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట మహోత్సవాలకు పేట రామాలయం ముస్తాబు

### *-నేటి నుండి మూడు రోజులపాటు ఉత్సవాలు*



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : సీతారామ చంద్రస్వామి పున ప్రతిష్ట మహోత్సవాలకు పెద్ద శంకరంపేటలోని రామా లయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.. ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు గుజ్జరి స్వప్న కనకరాజు తెలిపారు.. ఈనెల 21వ తేదీన ఉదయం వేద స్వస్తి ధ్వజ రోహణం గణపతి పూజ పుణ్యాహవచనం గోపూజ. మాత్రు కారాధనము.. తదితర పూజలు ఈనెల 22వ తేదీన ఉదయం వేద స్వస్తి గురు వందనం మంటప ఆవాహిక దేవత పూజలు జపాలు తర్పణాలు ధాన్యాధివాసం లక్ష పుష్పార్చన.. ఈనెల 23వ తేదీన యంత్ర ప్రతిష్ట మూర్తి ప్రతిష్ట ద్వజ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి



శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాధిస్వరులు మాధవానంద సరస్వతి స్వామి గారిచే ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని.. భక్తులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకోగలరని కోరుచున్నారు.. ఈ మూడు రోజులపాటు మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి స్వప్న కనకరాజు ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు...

## ఘనంగా ఉపాధ్యాయురాలి

### ఉద్యోగ విరమణ సభ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కొడకంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జయలక్ష్మి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యారంగంలో ఆమె అందించిన సేవలను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మృదుల ప్రేమావతి,ఉపాధ్యాయులు మొగలి మాల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆచరణలోకి మున్నూరు కాపు సంఘం మహాలక్ష్మి పథకం

**- పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా పుస్తె మెట్టెలు,బట్టలు ఇద్దరికి బహూకరించిన పటాన్చెరువు సంఘం**
**- ఈ పథకం నిరంతరం కొనసాగుతుందని స్పష్టీకరణ**



పటాన్ చెరు మేజర్ న్యూస్....పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం కొత్తగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ఆచరణలోకి వచ్చింది సంఘం నాయకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని ఆచరణలోకి తెచ్చినట్లు మున్నూరు కాపు సంఘం నేతలు ప్రకటించారు. పటాన్ చెరు మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం కలిగిన కుటుంబానికి పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె ,మెట్టెల తో పాటు వస్త్రాలను అందజేశారు. ఆదివారం స్థానిక మున్నూరు కాపు సంఘం భవనంలో గోనెమ్మ బస్తి వాసులు అనసూయ కూతురు నవనీతకు అలాగే నర్రబస్తి వాసులు మహేష్ కూతురు మౌనిక లకు పుస్తె మెట్టెలు మరియు వస్త్రాలు లు అందించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ మున్నూరు కాపు మహాలక్ష్మి పథకం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలోపటాన్ చెరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాయికోటి భోజయ్య , ప్రధాన కార్యదర్శి ఉప్పరి రమేష్ కుమార్ , గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్య , ముఖ్య సలహాదారుడు నర్ర బిక్షపతి , గౌరవ సలహాదారులు కాసాల శంకర్ , నాయికోటి జీతయ్య , బాయికాడి పెంటయ్య, యంజాల యాదయ్య ఉపాధ్యక్షులు నర్ర రామారావు, మైలారం అశోక్, యంజాల మల్లేష్, కార్యదర్శులు కొడకంచి భార్గవ్ , మేకల జగదీష్ , సహాయ కోశాధికారి యంజాల రాజేష్, సంయుక్త కార్యదర్శి నాయికోటి సత్యం, కార్యవర్గ సభ్యులు పాతూరి నర్సింగ్ రావు, యంజాల సాయి, ఉప్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



టేక్మాల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారి చేతుల మోసపోవద్దని ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది. అదేవిధంగా కోరంపల్లి గ్రామంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ మెదక్ జిల్లా ఆర్టిఏ సభ్యులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు పండించిన పంటని ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలని కొనుగోలు చేస్తామని ఎవరు కూడా బయటకు తీసుకువెళ్లి అమ్ముకోవాల్సిన అవసరం లేదు రైతు పండించిన ప్రతి వరిగింజను కొనుగోలు కేంద్రాలని కొంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ హనుమంతు .సెంటర్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి శంకర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్. కేశయ్య రఘునాథ్ .వెంకటేశం .విట్టల్ మహేష్ .కిష్టయ్య .పరమేష్ సాయిబాబా.వెంకటేశం. ప్రభాకర్ గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంఎస్ హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎంఎస్ హై స్కూల్ వార్షికోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొహమ్మద్ అన్వార్ అహ్మద్ ఎంఎస్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ వాసే అసోసియేట్ డైరెక్టర్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ మొహమ్మద్ సోహైల్, అసోసియేట్ డైరెక్టర్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎస్ హై స్కూల్ వార్షికోత్సవం “అఖ్లాఖ్ షో టోవర్డ్స్ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ)” పేరుతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి నైతిక విలువలు, ప్రవక్త స.అ.వ జీవితం మరియు సందేశం పట్ల అవగాహన పెంపొందించడానికి కీలకంగా నిలిచింది. విద్యార్థులు అన్ని తరగతుల నుండి పాల్గొని ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ) జీవిత చరిత్రపై ప్రసంగాలు, ప్రదర్శనలు మరియు కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి మొహమ్మద్ అన్వార్ అహ్మద్ స్పెషల్ స్పీచ్ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ముగింపులో విద్యార్థుల విద్యా ప్రావీణ్యం మరియు ప్రతిరోజూ అయిదు సార్లు నమాజ్



ప్రార్థన చేయడంపై ఉన్న నిబద్ధతకు ప్రత్యేక అవార్డులు అందజేయడం జరిగింది. పలువురు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, ఈ వేడుకను మరింత అద్భుతంగా మార్చారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ హై స్కూల్ డైరెక్టర్లు సయ్యద్ మక్సూద్ అహ్మద్, కుతుబుద్దీన్ సార్, హషం సార్, హారూన్ సార్, రౌఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి బేడా బుడగ జంగాల ఆత్మీయ సమావేశం పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ.



కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు . సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను బేడ బుడగజంగాలు అందిపుచ్చుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ అవగాహన కల్పించారు. ఎస్సీ వర్గీకరణ ను సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు.

ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న బేడ బుడగ జంగాల ప్రతినిధులు ఎస్సీ వర్గీకరణలో బుడగజంగాలను గ్రూపు - I లో చేర్చినందుకు కృషిచేసిన మంత్రి దామోద రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. మల్లేశం, ఎస్సీ 57 కులాల అధ్యక్షులు బైరి వెంకటేష్, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య, మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఆందోల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, కిషన్, గోవర్ధన్, తదితరులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

◆ మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు శ్రీ స్నేహ లేక్ వ్యూ నివాసితుల విజ్ఞప్తి ◆ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తా : మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం పట్టణం రాంచంద్రారెడ్డి నగర్ లోని శ్రీ స్నేహ బీహెచ్ఈఎల్ లేక్ వ్యూ రెసిడెన్సిని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు రెసిడిన్సి నిర్వహణ కమిటీల సభ్యుల కోరిక మేరకు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంటు సభ్యులుగా అఖండమైన విజయం సాధించిన అనంతరం తొలిసారిగా శ్రీ స్నేహ బీహెచ్ఈఎల్ లేక్ వ్యూ రెసిడెన్సిని సందర్శించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు నివాసితులు ఘన స్వాగతం పలికారు. గణపతి పూజ అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో లేక్ వ్యూ రెసిడెన్సిలోని నివాసితులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను నివాసితులు ఆయనకు వివరించినారు. అక్యూపెన్సి సర్టిఫికెట్ రాక మంజీర నీరు అందడం లేదని, స్వచ్ఛమైన త్రాగు నీరు లేక నివాసితులు పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో సంప్రదించి ఓసి ఇప్పించుటకు, తద్వార తమ నివాసంలోని నివాసితులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని వారు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన రావు మాట్లాడుతూ... తప్పకుండ మీ సమస్యల పరిష్కారం కోసం నేను కృషిచేస్తానని హామి ఇచ్చారు. వెంటనే సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు పోన్ చేసి సమస్యలను వివరించారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి రేపు వెళ్లి ఆ అధికారిని కావాల్సినదిగా నిర్వహణ కమిటీల సభ్యులను కోరారు. తనపై ఇంత అభిమానం చూపి, అఖండ స్వాగతం పలికి, తనకు ఘన సన్మానం చేసిన నివాసితులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తప్పకుండ సమస్యల పరిష్కారం అయ్యేవరకు మీకు నేను అండగా ఉంటానని ఎంపీ నివాసితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భోగయ్య, గుండం మోహన్ రెడ్డి, బాలమనోహర్, రామకృష్ణ, గుప్త, సజీవ్ నాయర్, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రావు, సంజీవ్, రంజిత్, కృష్ణారావు, మహేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వరి, కల్పన, లక్ష్మీ, లక్ష్మీనారాయణ, నారాయణ రెడ్డి, బల్వంత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్నేహ లేక్ వ్యూ కాలనీవాసులు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి





నారాయణపేట మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని నమ్లిమెట్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారి యొక్క విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ పట్లోల అనుపమ సంజీవరెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నమ్లిమెట్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశానుసారం సహకార సంఘం నందు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి గ్రామ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం సజావుగా సాగుతాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంజిరెడ్డి, ప్రవీణ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు పుట్టి సంగయ్య, ఏఈఓ వంశీ చందన్ గౌడ్ సంఘం కార్యదర్శి, సిబ్బంధి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి చెందిన చిలుముల సంగయ్య కుమారుడు చిలుమల రమేష్ వివాహ వేడుకకు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మల్లేశం రాపర్తి రవి లాలు నాయకులు సంగేపూ దుర్గారెడ్డి, శ్రీకాంత్ మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, రవి హనుమాన్లు అశోక్ పాటిల్, శివకుమార్ సంతోష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

